## మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరుగాలె..



బచ్చన్నపేట, నవంబర్ 27 : ధరణి తీసేస్తే మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగాలే. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణితో మా కష్టాలు తీరినయ్. మా భూములకు సర్వహక్కులు వచ్చినయ్. కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తం. పాత పద్ధతి తెస్తాం. పటేల్, పట్వారీ వ్యవస్థ తెస్తామని చెప్పడం సిగ్గుచేటు. ఇన్నేళ్లు ఏలిండ్లు తెలంగాణకు, తెలంగాణలోని రైతులకు ఏం చేసింండ్రో చెప్పాలె. ఆ తర్వాతే ఓటు అడగాలె. పంటలకు పెట్టుబడి ఇచ్చింండ్రా. రైతు బాగు చూసింండ్రా. మళ్లీ ఊళ్లకు వస్తుంండ్రు. పట్టాదారు పుస్తకం తో మాకెన్నో పనులు అయితున్నయ్. పైరవీలు, పైసలు ఖర్చులేవు. మంచి సౌలత్ ఉంది. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే కార్యాలయాల చుట్టూ తిరుగాలే. ఆలోచన చేయాలి. బీఆర్ఎస్‌కు, సీఎం కేసీఆర్‌కు మద్దతు పలికితేనే మనకు మరింత మంచి జరుగుతది.

*- బీంరెడ్డి వెంకట్‌రెడ్డి, రైతు, ఆలింపూర్, బచ్చన్నపేట మండలం*

## గతంలో కరెంట్‌తో బాధలు అన్నీఇన్నీ కావు..



పాలకుర్తి, నవంబర్ 27 : గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కరెంటుతో బాధలు పడ్డాం. కరెంట్ కోతలతో పంటలు ఎండి పెట్టుబడి రాక నానా గోస పడ్డాం. కరెంట్ కోసం సబ్‌స్టేషనల వద్ద ఆందోళనలు చేశాం. బావుల్లో నీరున్నా ఎకరం రెండెకరాలు పారుడే కష్టంగా ఉండేది. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తున్నారు. నాణ్యమైన కరెంటుతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెసోళ్లు 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్నారు. ఇది సాధ్యం కాదు. 10హెచ్‌పీ మోటర్లు బిగిస్తే ఖర్చు ఎక్కువ అవుతుంది. బోర్లు ఎండిపోయే పరిస్థితి వస్తుంది. మూడు గంటల కరెంటు ఇస్తే నీరు సరిపోక పంటలు ఎండిపోతాయి. కరెంటు కష్టాలు మళ్లీ మొదలవుతాయి. 24గంటల కరెంటుతో రంది లేకుండా బదుకుతున్నం. రైతులం ఎట్లా మరిచిపోతం.

*- అంకిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రైతు, మల్లంపల్లి, పాలకుర్తి మండలం*

## పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ
- పోచన్నపేటలో ఇంటింటా ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 27 : మండలంలోని పోచన్నపేట గ్రామంలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఆయన సతీమణి పల్లా నీలిమ ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పల్లా గెలుపునకు దోహదపడుతాయన్నారు. ప్రజలు సైతం పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆమె ఓటర్లను కోరారు. పల్లా గెలిస్తే జనగామ మరో సిద్దిపేట, సిరిసిల్లగా మార్చుతారని అన్నారు. సీఎంకు అత్యంత సన్నిహితుడైన పల్లా గెలిస్తే ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధికి ఎక్కువ నిధులు తెస్తాడని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీటీసీ మామిడి అరుణాఅయిలయ్య, నాయకులు కాంసాని మహేందర్‌రెడ్డి, సిద్ధారెడ్డి, ఫిరోజ్, కిష్టయ్య, బాలకృష్ణ, భాస్కర్, మహేశ్, సిద్ధార్థ, ఐలయ్య పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న సాల్వాపూర్ బీఆర్ఎస్ నాయకులు

## 'పల్లా' గెలుపు కోరుతూ పూజలు

బచ్చన్నపేట, నవంబర్ 27 : పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని సోమవారం మండలంలోని సాల్వాపూర్‌లోని కొండపోచమ్మ ఆలయంలో, చిన్నరామన్‌చర్లలోని శ్రీరాజరాజేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాల్వాపూర్‌లో కీసర ఆంజనేయులు, కీసర కృష్ణ, తన్నీరు వెంకటేశ్, వరిమడ్ల మహేశ్, బోయిని సంతోష్ చిన్నరామన్‌చర్లలో సర్పంచ్ ఖలీల్‌బేగంఆజాం, ఎంపీటీసీ గుర్రాల లలితానర్సిరెడ్డి, గ్రామ బీఆర్ఎస్ నేతలు కరుణాకర్‌రెడ్డి, జోగిరెడ్డి, మల్లారెడ్డి, చంద్రయ్య, లక్ష్మయ్య, అనిల్‌రెడ్డి, పిన్నింటి బాపురెడ్డి, మల్లారెడ్డితో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## సిద్ధులగుట్టలో కార్తీక పూజలు

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూరు శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పురస్కరించుకుని కార్తీకమాస పూజలు చేశారు. వేలాదిగా భక్తులు హాజరై స్వయంభూ సిద్ధేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి ఓంనమశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# నా స్థిర నివాసం జనగామలోనే

- పెద్దసారు దగ్గర పైసలు తెచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- బతుకమ్మకుంట, రంగప్పచెరువును ఆహ్లాద కేంద్రాలుగా అభివృద్ధి చేస్తా
- కుల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీహాళ్లు నిర్మించి ఇస్తా
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)/జనగామ రూరల్ : 'ఇకపై నా స్థిర నివాసం జనగామలోనే.. రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటా.. ఆపదలో పిలిస్తే పలుకుతా.. సమస్య ఉంటే పెద్దన్నలా పరిష్కరిస్తా.. పెద్దసారు (కేసీఆర్) దగ్గర పైసలు తెచ్చి అభివృద్ధి అంటే ఏంటో జనగామ ప్రజలకు చూపిస్తా' అని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో నక్క పిట్టల సంఘం, పద్మశాలి సంఘం, మున్నూరుకాపు సంఘం, ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశాల్లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జల్లి సిద్ధయ్య, మండల శ్రీరాములుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో పల్లా మాట్లాడుతూ జనగామ బతుకమ్మకుంటను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతా, రంగప్పచెరువును సిద్ధిపేట కోమటిచెరువు మాదిరిగా మారుస్తా, కుల సంఘాలకు పక్కా భవనాలు, కాలనీల్లో కమ్యూనిటీహాళ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ''పదేళ్లు నియోజకవర్గ అభివృద్ధి చెందింది..ఇక నుంచి పల్లా మార్క్ పనులు ఎలా ఉంటాయో చేసి చూపిస్తా.. పెద్దసారు కేసీఆర్ దగ్గర నుంచి పెద్దఎత్తున పైసలు తెచ్చి మీతో శభాష్ అనిపించుకుంటా.. నన్ను నమ్మండి.. ఓటేసి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే జనగామ రూపురేఖలు మారుస్తా''..అని అన్నారు.

### జనగామలో మళ్లీ రౌడీ రాజ్యం కావాలా?

జిల్లా కేంద్రంలో వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థల యజమానులు పదేళ్లుగా ప్రశాంతంగా ఉన్నారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కన ఉండేది ఎవరో మీరు చూస్తున్నారని, ఇప్పటికీ గూండాలను వెంటేసుకొని తిరుగుతున్నారు. జనగామలో మళ్లీ రౌడీ రాజ్యం రావాలా? అని ప్రశ్నించారు. తనను గెలిపిస్తే గల్లా ఎగరేసుకొని జనగామ వాడినని చెప్పుకునేలా చేస్తానన్నారు. యువత, విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇండస్ట్రీని నెలకొల్పుతానన్నారు. కొత్తగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలోనే తెచ్చుకుందామని తెలిపారు. పామ్ ఆయిల్ ఇండస్ట్రీ, రైస్ ఇండస్ట్రీ, నిరుద్యోగ నిర్మూలన కోసం ఐటీ హబ్‌ను తెచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. నర్సింగ్, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలను నిర్మాణం చేసుకుందామన్నారు. జనగామ కేసీఆర్ మానస పుత్రిక అని, రాబోయే 5ఏండ్లలో సిద్దిపేటకు దీటుగా జనగామ రూపురేఖలను మారుస్తానన్నారు. మండల, నియోజకవర్గ ప్రణాళికలను తయారు చేసుకొని నియోజకవర్గ సమగ్రాభివృద్ధి చేస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు. మున్నూరుకాపు ఆత్మీయ సభలో ఆకుల సతీశ్, ఖమ్మం మెట్టు శ్రీనివాస్, సుంకరనేని రఘు, పంతులు ప్రభాకర్ రావు, ఎర్రమల్ల క్రాంతి కుమార్, ఉమామహేశ్వర్, కడారి శ్రీనివాస్, గాదె వెంకటేశ్వర్లు, పద్మ శంకర్, ఆర్యవైశ్య సమ్మేళనంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఛాం బర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పజ్జూరి గోపయ్య, పోకల లింగయ్య, బిజ్జాల నవీన్, జైన రమేశ్, గంధె వేణు, గట్టు వెంకన్న, మాశెట్టి వెంకన్న, పోకల శివకుమార్, నక్కపిట్టల సంఘం సమావేశంలో రాష్ట్ర నాయకుల కాల్నె చిట్టిబాబు, పద్మశాలీల సమ్మేళనంలో పద్మశాలి సం ఘం రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



మున్నూరుకాపు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

### ప్రైవేట్ టీచర్ల కష్టాలు నాకు తెలుసు..

ప్రైవేట్ టీచర్లు పడే బాధలు, ప్రైవేట్ టీచర్లకు ఉండే సమస్యలు నాకు తెలుసని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం జనగామలో నిర్వహించిన ప్రైవేట్ టీచర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రావాల్సిన సంక్షేమ పథకాలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, డబుల్ బెడ్రూమ్, రేషన్ కార్డులు, గృహలక్ష్మి వంటి పథకాలతోపాటు ప్రైవేట్ టీచర్ల కోసం జిల్లా కేంద్రం సంక్షేమ భవనాన్ని కట్టిస్తానని హామీ ఇచ్చారు. తన సొంత హాస్పిటల్ నీలిమాలో ఉచిత వైద్యం కోసం ప్రతి ప్రైవేట్ టీచర్‌కు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇస్తానన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ, ఉపాధ్యక్షులు బయ్యా శివరాజ్, కోశాధికారి నవీన్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రాథోడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్‌కుమార్, జనగామ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్, ఉపాధ్యక్షుడు రామిని క్రాంతికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ యాకూబ్‌పాషా, కోశాధికారి మహమ్మద్. ఖాజా నసీరుద్దీన్, అధికార ప్రతినిధి కట్ట ప్రశాంత్‌కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరల సంక్షేమానికి పాటుపడుతా

**ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**





ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 27 : జనగామ నియోజకవర్గ పరిధిలో ఉన్న వడ్డెరల సంక్షేమానికి పాటుపడుతానని, ఆదరించి కారుగుర్తుకు ఓటేసి సీఎంగా కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. సో మవారం మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్‌లో జనగామ నియోజకవర్గ స్థాయి వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్తుల భవనం కోసం హైదరాబాద్‌లో 3ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. వారి సమస్యలను మూడు సార్లు మంత్రి కేటీఆర్, హరీశ్‌రావుల దృ ష్టికి తీసుకెళ్లామన్నారు. అన్ని మండల కేంద్రాల్లో వడ్డెర భ వనాలు నిర్మిస్తామన్నారు. వడ్డెర్ల పిల్లల కోసం గురుకులాల్లో సీట్లు ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ వచ్చే నెల నుంచి వడ్డెర్లకు బీమా చేయిస్తున్నారని తెలిపారు. 50ఏండ్లకే పింఛన్లు కావాలని కోరుతున్న నేపథ్యంలో పింఛన్లు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కొడవటూరులో మల్లన్నగుడిని సొంత డబ్బులతో అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలుమల్లు, ప్రధాన కార్యదర్శి గణేశ్, వరికుప్పల వెంకటేశ్, రాష్ట్ర కార్మికశాఖ అధ్యక్షుడు ఇరుగుదిండ్ల కరుణాకర్, జిల్లా వైస్‌చైర్మన్ గొలుసుల రాజు, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు శివరాత్రి రాజు, బండనాగారం సర్పంచ్ శివరాత్రి కవిత, రాజనర్సు, నాయకులు శేఖర్, భిక్షపతి, పరశురాములు, యాదగిరి, మహేశ్, ఎల్లయ్య, పోచయ్య, రాజు, నరేశ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన రజక సంఘం సభ్యులు



పార్టీలో చేరిన రజకులతో బీఆర్ఎస్ నాయకులు

నర్మెట, నవంబర్ 27 : పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ నర్మెట మం డల కేంద్రంలోని రజక సంఘం సభ్యులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజ్ఞపురం అంజయ్య గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ప్రజ్ఞపురం కనుకయ్య, పాపయ్య, రామయ్య, డీజే శ్రీను, సంపత్, ఎర్ర శ్రీను, టైలర్ కనుకయ్య, సిద్ధులు, రమేశ్, మల్లేశ్, ప్రవీణ్, శేఖర్, అంజనేయులు, కరుణాకర్, తిరుపతి, శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞపురం యాదగిరి, నర్సింహులు, మల్లేశం, రాజేశ్ పాల్గొన్నారు.